క్లుప్తంగా

పౌష్టికాహారం అందజేత



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న క్రీడా శిక్షణ శిబిరాలకు హాజరయ్యే వారికి పౌష్టి కాహారాన్ని ఏసీ సుబ్బారెడ్డి వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. దాతగా కాంట్రాక్టర్ సింహాద్రినాయుడు వ్యవ హరించారు. స్టేడియం వాకర్స్ ప్రెసిడెంట్ పొన్నవోలు సత్యనారాయణ, కార్యదర్శి స్నేహ సురేష్, కనకట్ల రఘురామ్ ముదిరాజ్, వేలూరు రంగారావు, రమణయ్య, బాసం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆదిశంకరాచార్య సంస్మరణోత్సవాలు



గంభీరానందభారతికి సత్కారం

నెల్లూరు(బృందావనం): పొగతోటలోని ఆదిశం కర ధ్యాన మందిరంలో చక్రాల వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదిశంకరాచార్య సంస్మరణోత్సవాల సప్తాహం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గుంటూరు శృం గేరి విరూపాక్ష విద్యాపీఠ పీఠాధిపతి గంభీరా నందభారతి అనుగ్రహభాషణ చేశారు. ఆదిశం కర ధ్యాన మందిరాన్ని విద్యాశంకర పీఠంగా ప్రకటించారు. వీనులవిందుగా సాగిన టేకుమళ్ల చిదంబరి సంగీత కచేరికి వాద్య సహకారాన్ని చిట్టి హరిప్రసాద్, పరాయతనం రంగనాథ్ అందించారు. అనంతరం గంభీరా నందభారతిని సత్కరించారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనంద్‌కుమార్, కార్యదర్శి ములు ముడి ఉదయ్‌కుమార్‌శర్మ, వెంకటలక్ష్మీనరసిం హం పర్యవేక్షించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం




నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలో నిర్వహి స్తున్న మేడే సాంస్కృతిక ఉత్సవాలు మంగళ వారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆత్మ కూరు బస్టాండ్ నుంచి పూలే సెంటర్ వరకు ప్రదర్శనను కార్మికులు నిర్వహించారు. అనం తరం క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతు లను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ వెంకటే శ్వరరావు మాట్లాడారు. కార్మికుల మానసికో ల్లాసానికి క్రీడా పోటీలు ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, నగర కార్యదర్శి నాగేశ్వరరావు, నేతలు ప్రసాద్, శ్రీనివాసులు, మస్తాన్‌బీ, పద్మ, మూలం ప్రసాద్, పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అసైన్‌మెంట్ పట్టాలివ్వాలని వినతి

కొడవలూరు: ఇరవై ఏళ్లకుపైగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్న తమకు అసైన్‌మెంట్ పట్టాలివ్వాలని మండ లంలోని పెయ్యలపాళెం అరుంధతీయవాడకు చెందిన రైతులు కోరారు. ఈ మేరకు తహసీ ల్దార్ స్ఫూర్తిరెడ్డికి వినతిపత్రాన్ని మంగళవారం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. అసైన్‌మెంట్ పట్టాలిచ్చి తమను ఆదుకో వాలని కోరారు. కాగా విషయాన్ని ఉన్నతాధికా రులకు తెలియజేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

క్విజ్ మాస్టర్‌కు సత్కారం



కొడవలూరు: కొడవలూరులోని గ్రంథాల యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా విద్యార్థులను వినూత్న ప్రశ్నలను ఇన్నోవేషన్ క్విజ్ మాస్టర్ యంత్రపాటి సుబ్బారావు మంగళవారం అడి గారు. ఎక్కువ సమాధానాలు చెప్పిన విద్యార్థి ఆసిఫా బేగానికి ఇన్నోవేటివ్ క్విజ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. అనంతరం సుబ్బారావును గ్రం థాలయ తరఫున సత్కరించారు. లైబ్రేరియన్ రాజేశ్వరి, రిటైర్డ్ హెచ్‌ఎం వెంకయ్య తదిత రులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని దామరమడుగు ఉన్నత పాఠశాలలో 2006 – 07 మధ్య పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పుచ్చలపల్లి సుంద రయ్య కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. నాటి స్మృతులను నెమరేసు కున్నారు. గురువులను సత్కరించారు.

టౌన్‌ప్లానింగ్‌లో సిబ్బంది కొరత

- ఐదుగురికి గానూ ఒకే అధికారి
- ఖాళీలను భర్తీ చేసే నాథుడు కరువు

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థలో అత్యం త కీలకమైన టౌన్‌ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత నానాటికీ తీవ్రమవుతోంది. వాస్తవానికి దీని ద్వారానే భవన నిర్మాణాలకు అనుమతుల మంజూ రు.. నిబంధనల అతిక్రమణపై కొరడా ఝుళిపిస్తుం టారు. సిబ్బంది కొరత తరుణంలో పర్యవేక్షణకు ఒకే అధికారి ఉన్నారు. ఈ పరిణామాల క్రమంలో విధులు నిర్వర్తించడం ఆయనకు తలకు మించిన భారమవుతోంది. ఇదే అదునుగా భావిస్తున్న కొం దరు నిర్మాణదారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారు.

మొత్తం ఇలా..

టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఐదుగురు అధికారులు ఉండాలి. వీరిలో సిటీ ప్లానర్, డిప్యూటీ సిటీ ప్లానర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ – 2, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులున్నాయి. ఇప్పటి వరకు డీసీపీగా ఉన్న పద్మజ విశాఖపట్నానికి మంగళవారం బదిలీ అయ్యారు. డిప్యుటేషన్‌పై ఉన్న టీపీఓ ప్రకాష్‌ను నుడాకు బదిలీ చేశారు. దీంతో ప్రస్తుతం అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు మినహా మరెవరూ లేరు. మిగి లిన పోస్టులు ఖాళీగా ఉన్నా, భర్తీ చేయడంలో మీన మేషాలను లెక్కిస్తున్నారు.



కార్పొరేషన్ కార్యాలయం

సచివాలయాల్లోనూ ఇదే తంతు

నగరపాలక సంస్థ పరిధిలోని 167 సచివాలయాల్లో 134 మంది ప్లానింగ్ సెక్రటరీలే ఉన్నారు. మరో 33 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టీపీబీఓఎస్‌లు తొమ్మిది మంది ఉండాలి. ఆయా స్థానాల్లో ప్లానింగ్ సెక్రటరీలను ఇన్‌చార్జీలుగా నియమించారు. టౌన్‌ప్లానింగ్‌లో వేధిస్తున్న అధికారులు, సిబ్బంది కొరతను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించాలి



మాట్లాడుతున్న విజయన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ పరిధిలో విద్యుత్ సమస్యలపై అధి కారులు, సిబ్బంది తక్షణమే స్పందించడంతో పాటు సమస్యలను తెలియజేసేందుకు గానూ ఏర్పాటు చేసిన వాట్సాప్ నంబర్ 95523 00009పై అవగాహన కల్పించాలని ఎస్‌ఈ విజ యన్ ఆదేశించారు. నగరంలోని విద్యుత్ భవ న్‌లో గల స్కాడా కార్యాలయంలో ఆ శాఖ అధి కారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెపై సంబంధిత సబ్‌స్టేషన్, లైన్‌మెన్ల ఫోన్ నంబర్లను ముద్రించే కార్యక్ర మాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశిం చారు. పెండింగ్ విద్యుత్ బిల్లుల బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వసూలు చేయాలని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ జిల్లా నోడల్ అధికారి శేషాద్రిబాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఈఈలు శ్రీధర్, సోమశేఖర్‌రెడ్డి, బెనర్జీ, రమేష్ చౌదరి, శ్రీనివా సులు, లక్ష్మీనారాయణ, పరంధామయ్య తదిత రులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు సంబంధించిన క్రీడా పరికరాలను మంగళవారం అందజేశారు. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధ ర్‌రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనం మహేష్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. అనం తరం 21 క్రీడాంశాలకు సంబంధించిన పరికరా లను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్డీఓ యతిరాజ్ మాట్లాడారు. ఉచిత శిక్షణ శిబిరాలను ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్నామని చెప్పారు.

రెవెన్యూ వసూళ్లకు ప్రాధాన్యమివ్వాలి



మాట్లాడుతున్న నందన్

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థలో రెవెన్యూ వసూళ్లకు అధిక ప్రాధాన్యమివ్వాలని కమి షనర్ నందన్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ శాఖతో మంగళవారం నిర్వహించిన వారాంతపు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రీ సర్వేతో సేకరించిన వివరాల ద్వారా భవనాల పన్నులను అప్‌డేట్ చేయాలని సూచించారు. ఇప్ప టికీ అసెస్మెంట్ లేని ఆస్తులను గుర్తించి పన్నులను నిర్దేశించాలని పేర్కొన్నారు. నోటీసులకు సైతం స్పందించని మొండి బకాయిదారుల ఆస్తులకు సం బంధించిన విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని చెప్పారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.

- నగరపాలక సంస్థ పరిధిలోని అన్న క్యాంటీన్లను ఆదర్శంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని కమిష నర్ నందన్ పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాల యంలోని తన చాంబర్‌లో అన్న క్యాంటీన్ల నోడల్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, నిర్వాహకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి క్యాంటీన్లో ఏడుగురు సిబ్బంది ఉండేలా చూడాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. నోడల్ అధికారులు చెన్నుడు, రామ్మోహన్‌రావు, రహంతుజానీ, ఎంహెచ్‌ఓ చైతన్య, డాక్టర్ మద న్‌మోహన్, సుదేష్ణ, శేషగిరిరావు తదితరులు పాల్గొ న్నారు.
- కాలువల్లో సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తు న్నామని కమిషనర్ నందన్ పేర్కొన్నారు. తొమ్మిదో డివిజన్లోని బంగ్లాతోట తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. నూతన భవన నిర్మాణాలను పర్యవే క్షించి.. వాటికి సంబంధించిన కొలతలేసి.. పలు పత్రాలను పరిశీలించారు. కొలతలకు, ఇంటి పన్నుకు వ్యత్యాసం ఉండటంతో సంబంధిత రెవెన్యూ అధికారి, వార్డు సచివాలయ అడ్మిన్ కార్య దర్శులకు షోకాజ్ నోటీసులను జారీ చేయాలని ఆదేశించారు. వెటర్నరీ వైద్యుడు మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.
- వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువు పాడు, కల్లూరుపల్లిలోని టిడ్కో గృహాలకు సంబం ధించి మరణించిన.. తిరస్కరణకు గురైన.. రుణా లకు అర్హత పొందని వారి గృహాలను రద్దు చేసి నూతన లబ్ధిదారులకు కేటాయించాలని కమిషనర్ నందన్ సూచించారు. టిడ్కో గృహాల రద్దు, కేటాయింపులపై ఆ విభాగాధికారులు, మెప్మా విభాగంతో సమీక్ష సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించారు. టిడ్కో డీఈఈ రామసు బ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పొదలకూరు రోడ్డు విస్తరణ పనుల దృష్ట్యా స్తంభాలను మార్చనున్న క్రమంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా బుధవారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేన్సర్ హాస్పిటల్, జెడ్పీ కాలనీ, సారాయంగడి సెంటర్, పద్మావతి సెంటర్, నేతాజీనగర్, గౌతమినగర్, పొదలకూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సర ఫరా ఉండదని చెప్పారు.

నేత్రదానం



సాయికుమార్ (ఫైల్)

నెల్లూరు(అర్బన్): వేదా యపాళెంలోని చంద్ర మౌళీనగర్ పదో వీధికి చెందిన బత్తిన సాయికు మార్‌రెడ్డి (54) కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెం దారు. ఈ క్రమంలో మృతుడి నేత్రాలను రెడ్‌క్రాస్ జీవితకాల సభ్యుడు వాకాటి రవీం ద్ర సహకారంతో కుటుంబసభ్యులు మురళీరెడ్డి, నందరెడ్డి నగరంలోని ప్రభుత్వ పెద్దా స్పత్రికి దానం చేశారు. నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రి టెక్నీషియన్ సునీల్ సేక రించారు. అనంతరం మృతుడి కుటుంబస భ్యులకు సర్టిఫికెట్‌ను అందజేశారు. నేత్ర దానం చేయాలనుకునే వారు 99595 89321, 98481 70071 నంబర్లను సంప్ర దించాలని సునీల్ కోరారు.

పారిశుధ్య కార్మికురాలికి సాయం



నెల్లూరు(అర్బన్): నగరంలోని జీజీహెచ్‌లో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న నాగ రత్నమ్మకు రూ.పది వేల సాయాన్ని భీమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మనోజ్‌కు మార్ ఆధ్వర్యంలో మంగళవారం అందజే శారు. కోవూరు జాతీయ రహదారిపై ఉన్న ఫ్లయ్‌ఓవర్ వద్ద లారీ ఢీకొనడంతో ఆమె భర్త వెంకటరమణయ్య మృతి చెందాడు. ఈ క్రమంలో పెద్దాస్పత్రిలోని పారిశుధ్య కార్మికులు సాయాన్ని అందజేశారు. యూనియన్ నేతలు సుమతి, యాలమ్మ, శైలజ, స్వరూప, విజయమ్మ పాల్గొన్నారు.

నిరాశ్రయుల కేంద్రంలో అన్నదానం



నెల్లూరు(బృందావనం): పాత మున్సిపల్ కార్యాల యంలోని పట్టణ నిరాశ్రయులు, వృద్ధుల ఆదరణ కేంద్రంలో అన్నదానాన్ని ప్రశాంత్ మెమోరియల్ సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకురాలు రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా పీహెచ్‌పీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడారు. తన సోదరుడు ప్రశాంత్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమా లను రమాదేవి చేపట్టడాన్ని అభినందించారు. రచ యితల సంఘ జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్, కీర్తన, ఈశ్వర్, గిరీంద్ర, మహదేవ్, బన్నీ, సుమం త్, కేంద్ర నిర్వాహకుడు సుందరం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య



నెల్లూరు (పొగతోట): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నా రులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తు న్నామని సీడీపీఓ లక్ష్మీదేవి పేర్కొన్నారు. బాలాజీన గర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పాఠశాల సంసి ద్ధత కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. చిన్నారుల్లో ఆసక్తి, నైపుణ్యాల అభివృద్ధికి పాఠశాల సంసిద్ధత కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. సూపర్‌వైజర్ స్వరూప, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అశోక్ కుమారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు సత్కారం



నెల్లూరు సిటీ: జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మను మహిళా నేతలు సత్కరించారు. తాడేపల్లిలోని వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ కేంద్ర కార్యాలయంలో మహిళా విభాగ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని మంగళవారం నిర్వ హించారు. జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు పార్టీ జిల్లా మ హిళాధ్యక్షురాలు లక్ష్మీసునంద, నెల్లూరు రూరల్, సర్వే పల్లి నియోజకవర్గాల మహిళాధ్యక్షులు పోతు రాజు రమాదేవి, పాకం సంధ్యారాణి పాల్గొన్నారు.

నేత్రపర్వంగా రథోత్సవం



నెల్లూరు సిటీ: బ్రహ్మోత్సవాలను పురస్కరించు కొని నరసింహకొండలోని వేదగిరి లక్ష్మీనరసిం హస్వామి రథోత్సవాన్ని నేత్రపర్వంగా మంగళ వారం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తును పోలీసులు నిర్వహించారు. ఈఓ గోపీ, ఉత్సవ కమిటీ చైర్మన్ అచ్యుత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీహెచ్‌ఓల సమ్మె



ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతూ..

నెల్లూరు(అర్బన్): విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మూసేసి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం కనికరం చూపడంలేదని సీహెచ్‌ఓల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భానుమహేష్ పేర్కొన్నారు. ఎండ లను సైతం లెక్క చేయకుండా నగరంలోని డీఎం హెచ్‌ఓ కార్యాలయం వద్ద సీహెచ్‌ఓలు చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారంతో 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఒంటి కాలిపై నిలబడి ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు భానుమహేష్, జిల్లా కార్యదర్శి రుబికా, జిల్లా కో ఆర్డినేటర్ ఆదిల్, హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్‌ఈ ఫలితాల్లో 'సిల్వర్ ఓక్స్' ప్రతిభ



ప్రిన్సిపల్ సుధాకర్, కో ఆర్డినేటర్ విజయ తదిత రులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: సీబీఎస్‌ఈ పదో తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని సద్గురు సిల్వర్ ఓక్స్ స్కూల్ డైరెక్టర్లు షణ్ముఖాచా రి, వెంకటాద్రినాయుడు పేర్కొన్నారు. నగరం లోని పాఠశాలలో విద్యార్థులను మంగళవారం అభినందించిన అనంతరం విలేకరులతో వారు మాట్లాడారు. 500 మార్కులకు గానూ యశస్వి 472, వర్షిత 457 మేర సాధించారని చెప్పారు.

ప్రసన్నాంజనేయుడికి సహస్రఘటాభిషేకం



సహస్రఘటాభిషేకం

నెల్లూరు(బృందావనం): పప్పులవీధిలోని ప్రస న్నాంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారికి 1008 కుండలతో సహస్రఘటాభిషేకాన్ని వేడు కగా మంగళవారం నిర్వహించారు. పవిత్ర పినాకినీ నదీజలాలతో నిర్వహించిన కార్యక్రమా నికి భక్తులు విశేషంగా హాజరయ్యారు. అన్నమయ్య సంకీర్తనల గానకచేరిని గుండాల గురవయ్య ఆధ్వర్యంలో మహిళ భజన మండ ళ్లతో కలిసి నిర్వహించారు. ఉడుపికి చెందిన ఈషా త్రయతీర్థ ఆగమనం చేసి అనుగ్రహభా షణ చేశారు. ఉభయకర్తలుగా పైడా హేమంత్ కుమార్, కృష్ణప్రియ దంపతులు వ్యవహరిం చారు. ఈఓ కామేశ్వరరావు పర్యవేక్షించారు.



హాజరైన భక్తజనం



ఆశీనులైన ఈషా త్రయతీర్థ

కేంద్రీయ విద్యాలయంలో నూరు శాతం ఉత్తీర్ణత

నెల్లూరు సిటీ: కొత్తూరులోని కేంద్రీయ విద్యాలయ సీబీఎస్‌ఈ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధిం చారని ప్రిన్సిపల్ శంకరయ్య మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. పదో తరగతిలో 67 మంది.. 12వ తరగతిలో ఎనిమిది మంది పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులయ్యారని వివరించారు. 12వ తర గతిలో హనుష్ 425, పల్లవి 409, దీపిక 384 మార్కులను సాధించారని పేర్కొన్నారు. పదో తరగ తిలో ధాత్రి 473, తన్వి 453, శ్రీనివాసవర్మ 450 మార్కులను సాధించారని చెప్పారు.

'నారాయణ' విజయకేతనం



నెల్లూరు (టౌన్): సీబీఎస్‌ఈ పది, 12వ తరగ తుల ఫలితాల్లో గోమతి నారాయణ విద్యార్థులు విజయకేతనాన్ని ఎగురవేశారని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యా ర్థులను గోమతినగర్‌లోని పాఠశాలలో మంగ ళవారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు.

పదో తరగతిలో ఫైజా 500కు 493, గీతామృత 491, 12వ తరగతి ఎంపీసీలో వరుణ్‌ప్రీత్ 430, బైపీసీలో సుభాష్‌శంకర్ 487 మార్కులను సాధించారని వివరించారు.